



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 03 జూలై 2025

పేజీలు - 10




సూర్య

01 Jul 2025 - Page 1

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 01 జూలై 2025

పేజీలు - 08

మామిళ్ళపల్లెలో జోరుగా..

భూకబ్జాలు!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

### సూర్య వార్తకు స్పందన

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**కడప రూరల్ - మేజర్‌న్యూస్:** కడప నగర సమీపంలో ఇటీవల భూ కబ్జాలు అధికమయ్యాయి. కబ్జారాయుళ్ళు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమిస్తున్నారు. జోరుగా క్రయవిక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో చింతకొమ్మదిన్నె మండలం మామిళ్ళపల్లెలో జరుగుతున్న భూ కబ్జాలను నేటి దినపత్రిక సూర్య ఇటీవల వెలుగులోకి తెచ్చింది. జూలై 1న మంగళవారం మామిళ్ళపల్లెలో భూ కబ్జాలు అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురించడం జరిగింది. దీనిపై వెంటనే చింతకొమ్మదిన్నె తాహసీల్దార్ నాగేశ్వరరావు స్పందించి స్థానిక రెవిన్యూ సిబ్బందితో కలిసి నకిలీ పత్రాలతో ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలను, నిర్మాణాలను పరిశీలించారు. సర్వే ..మిగతా 3పేజీలో



### పేద విద్యార్థులకు వరం..

## మహా గురుకులం

మహా గురుకులం స్కూలును జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ ప్రారంభించారు




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** నాణ్యమైన విద్య, అధునాతన వసతులతో రూపుదిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ (బాలుర) మహా గురుకులం విద్యాలయం పేద విద్యార్థుల పాలిట వరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభివర్ణించారు. బుధవారం బి.మఠం మండలంలో తోట్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో ఆకాడమిక్ భవనాల్లో తరగతులు, వసతి గృహ భవనాల జిల్లా కలెక్టర్ డి.. శ్రీధర్ చెరుకూరి, మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా ఎస్పీ ఈజీ.అశోక్ కుమార్ లతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వచ్చిందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు ..మిగతా 2పేజీలో




# తగ్గిన రాబడి!

### జిల్లాలో సగానికి పైగా పడిపోయిన రిజిస్ట్రేషన్లు..

గత వైసీపీ ప్రభుత్వ హాయంలో కారణాలు ఏవైనా భూములు, స్థలాల రిజిస్ట్రేషన్ జోరుగా సాగింది. డీకేటీ, అసైన్డ్ భూములు, నిషేధిత జాబితా భూములు, ఫ్రీహోల్ భూములు, అనుమతులు లేని అక్రమ లే-ఔట్ల రిజిస్ట్రేషన్లతో వైసీపీ నేతలు రెచ్చిపోయారని ప్రస్తుత కూటమి నేతలు అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను వారి గుప్పిట్లో పెట్టుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారు. గత ప్రభుత్వం పెంచిన యూజర్ ఛార్జీల కారణంగా కూడా అప్పటి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా భారీగా ఆదాయం వచ్చిందని టీడీపీ నేతలు చెబుతున్నారు. జిల్లా నుంచి స్థిరాస్తులు, ఇతరత్రా రిజిస్ట్రేషన్ల రూపేణా ఏటా దాదాపు రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు వచ్చినట్లు తెలుస్తోంది. అధికార వర్గాలు సైతం ఆదాయ విషయంలో సంతృప్తిగా ఉండేవారని తెలుస్తోంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిగతా 2పేజీలో

- భారీగా తగ్గిన అమ్మకాలు.. కొనుగోళ్లు
- రూ.200 కోట్ల వరకు ప్రభుత్వ ఆదాయం తగ్గుదల
- ఈ ఆర్థిక ఏడాదిలోనూ అదే మందగమనం

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

రిజిస్ట్రేషన్ శాఖలో ప్రక్షాళన తరువాత ప్రభుత్వ రాబడి భారీగా తగ్గిపోయింది. జిల్లాలో రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా సగానికి పైగా పడిపోయాయి. ఫలితంగా రూ.550 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు వచ్చే ఆదాయం రూ. ఏకంగా రూ.390 కోట్లకు పడిపోయినట్లు అధికారులు ధృవీకరిస్తున్నారు. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపార మందగమనం కూడా రిజిస్ట్రేషన్ శాఖ ఆధాయంపై స్పష్టంగా కనిపించింది. ప్రస్తుత పరిస్థితుల్లో భూములు, స్థలాలు కొన్నవారంతా అగ్రిమెంట్లతో ఆగిపోతున్నారు తప్ప పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్ వరకు వెళ్ళడం లేదు. ఫలితంగా వ్యాపారులు, దళారులు ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు.




### జిల్లా అభివృద్ధి విజన్ ప్లాన్ పై

## దృష్టి పెట్టండి!

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

స్వర్ణ ఆంధ్ర విజన్- 2047పై అధికారులతో సమీక్ష

యాక్షన్ ప్లాన్ ఎజెండాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం



4లో

### ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని

## విజయవంతం చేద్దాం

వై.ఎస్. జగన్ జైలు యాత్ర చేయాల్సిందే

టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవీ రెడ్డి



2లో

# తగ్గిన రాబడి!

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబునాయుడు రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేశారు. ప్రజల స్థిరాస్తులకు భద్రత కల్పించాలన్న లక్ష్యంతో పలు చర్యలు తీసుకున్నారు. భూముల సర్వేలు, ఫ్రీహోల్డ్ భూముల రీసర్వేలతో కొంత కాలయాపన జరిగింది. కొన్ని రోజుల పాటు అనుమానస్పద భూములు, స్థలాల రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. ఫలితంగా రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వ రాబడి భారీగా పడిపోయింది. సగానికి సగం తగ్గింది. ఒక్క కడప జిల్లాలోనే రూ.200 కోట్ల వరకు ఆదాయం పడిపోయింది. గత 2024-25 ఆర్థిక సంవత్సరం రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.390 కోట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తోంది. సాధారణంగా జిల్లాలో ఏటా 90 వేల వరకు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగేవి. అయితే గత ఆర్థిక సంవత్సరం కేవలం 70వేల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగినట్లు సమాచారం. అంటే దాదాపు 20వేల వరకు రిజిస్ట్రేషన్లు తగ్గాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు జిల్లా నుంచి ఆదాయం తగ్గిపోయింది. సాధారణంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు జరిగితే 7.5శాతం రిజిస్ట్రేషన్ రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. దీని ద్వారానే ప్రభుత్వానికి వందల కోట్లు రాబడి ఉంటుంది. ఈ ఆదాయమే ప్రభుత్వానికి అంత్యంత కీలకం. కానీ సీఎం చంద్రబాబు రిజిస్ట్రేషన్ శాఖలో చేసిన ప్రక్షాళన, మార్పుల వల్ల ఆదాయం భారీగా పడిపోయింది. రిజిస్ట్రేషన్లు మందగించాయి. కాగా ఇటీవల రిజిస్ట్రేషన్లలో భాగ పరిష్కారాలు, గిఫ్ట్ రిజిస్ట్రేషన్లు, సొసైటీ డాక్యుమెంట్లు రిలీజ్, తప్పొప్పుల సవరణలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు, పవర్ ఆఫ్ అటార్నీ, దత్తత, డాక్యుమెంట్స్ వంటివి మాత్రమే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటికి కేవలం 4 నుంచి 4.5 శాతం వరకు మాత్రమే ఫీజులు ఉంటాయి. ఇది కూడా రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం భారీగా తగ్గడానికి కారణమని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడు సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెద్దగా మార్పు కనిపించడం లేదు. గత ఏడాది లాగే మందకొడిగా రిజిస్ట్రేషన్లు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్ భూం లేకపోవడం కూడా ప్రభుత్వ రాబడికి గండికొట్టిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భూములు, స్థలాలు కొన్నవారంతా అగ్రిమెంట్ల మీదనే కాలం గడుపుతున్నారే తప్ప పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్ వరకు వెళ్ళడం లేదు. జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేల్, జమ్మలమడుగు.. ఇలా అన్ని ప్రధాన పట్టణాల్లో రియల్ఎస్టేట్ పూర్తిగా పడిపోయింది. అందువల్ల రిజిస్ట్రేషన్ ఆదాయం ఏడాదిలో జిల్లా నుంచి రూ.200 కోట్ల వరకు తగ్గిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**కడప రూరల్ మేజర్న్యూస్:**

క్షేత్రస్థాయిలో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించి, విజయ వంతం చేయాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్య క్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్లోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవితో కలిసి బుధవారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై ఈ నెల 30 రోజులు ఇంటింటికి తెలుగుదేశం కార్య క్రమం ద్వారా ప్రజలను నేరుగా కలిసి ఏడాది పాలనపై ప్రజా అభిప్రా యాలను నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఒకపక్క ప్రజా సంక్షేమం, మరోపక్క రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంటే, వైసిపి నేతలు బురద జల్లుడు వాక్యాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు పరు స్తుంటే, జీర్ణించుకోలేక, అమలు కాలేదు అని అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందుతున్నాయా, లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవాలని ఆయన వైసీపీ నాయకులకు సూచించారు. అధికా రంలోకి వస్తే నాలుగు వేలు పెన్షన్ అందిస్తామని, మాట ఇచ్చిన చంద్రబా బు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల పెన్షన్ అందివ్వలేదా, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు లబ్ధిదారులకు చేరడం లేదా అని ప్రశ్నించారు. తల్లి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది పిల్లలకు రూ, 9వేల కోట్లు అందించామని గర్వంగా చెబుతున్నామ న్నారు. పేదవారికి పట్టెడు అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో చంద్రబాబు అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తే, అధికారంలోకి వచ్చిన వైసిపి రాజకీయ కక్షతో క్యాంటీన్లను రద్దుచేసి పేదవారి కడుపు కొట్ట లేదా అని గుర్తు చేశారు. ఇసు కను అందకుండా చేసి, నిర్మాణాలను స్తంభింపజేసి, భవన నిర్మాణ కార్మికు లకు పనులు లేకుండా చేసిన ఘనత వైసీపీదేనని చెప్పారు. ఉచిత ఇసుక పథకం ద్వారా ఇసుకను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో బారి పెట్టు బడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు వస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యో గ, ఉపాధి లభిస్తుందన్నారు. డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉపాధ్యా య ఉద్యోగ నియామకాలు జరుగుతాయన్నారు. కనీసం గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు కూడా వైసిపి చేపట్టలేదని, అధికారంలోకి రాగానే 20వేల కిలోమీటర్ల రోడ్లపై గుంతలు పూడ్చి, ప్రయాణానికి సౌకర్యంగా ఏర్పాటు చేశామన్నారు. 63 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొను గోలు చేసి, వాటి ధరకు తగ్గ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కొప్పత్తి పారిశ్రామిక వాడలో రూ.1700 కోట్లతో పరిశ్ర మల స్థాపన జరుగుతుందని, రాష్ట్రంతో పాటు ప్రత్యేకంగా రాయలసీమ అభివృద్ధికి, కేంద్రం సంసిద్ధత తెలిపిందన్నారు. ఏ పార్టీ సు పరిపాలన కొనసాగిస్తుందో, ప్రజలు గ్రహించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని చెప్పారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైయస్ జగన్ పాదయాత్ర కాదు కదా, జైలు యాత్ర చేయాల్సిందేనని అన్నారు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మె ల్యే రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని, ప్రభుత్వ పాలన పై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనే అందుకే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అన్నారు. ఒకటవ తారీకు ఆది వారం వస్తే, పెన్షన్ ఒక్కరోజు ముందు శనివారమే పెన్షన్ పంపిణీ అవు తొందా? కాదా అన్నారు. ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం త్వరలో ప్రారంభ మవుతుందన్నారు. కడపకు మంచినీళ్లు, రోడ్లు, కాలువల నిర్మాణం పై ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించానని, సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు.

## చినుకు పడిందంటే పశువుల ఆసుపత్రి సముద్రంగా ఉంటున్నా పట్టించుకోరా?

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ ఆరోపణ



**కలసపాడు, మేజర్న్యూస్:**

మండల కేంద్రమైన కలసపాడు లో పశువుల ఆసుపత్రి నందు చినుకు పడితే సముద్రమును తలపించినట్టు ఉంటుంది. ప్రతి నిత్యము ప్రజలకు అందుబాటు లో ఉన్నటువంటి పశువుల ఆసు పత్రిలో పసువుల డాక్టర్ వారి సి బ్బంది వర్షం పడితే మోకాళ్ళ లో తు నీళ్లలో దిగి. పశువులకు వై ద్యం అందించవలసి వస్తుంది అధికారులు ఎవరే గాని ఈ విష యాన్ని పట్టించుకోవడం లేదని సిపిఐ కలసపాడు మండల కార్య దర్శి. గుడిమే సునీల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతినిత్యం అధికారులు సిబ్బంది వస్తున్నప్పటికీ అక్కడి పరిస్థితులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారు కూడా లేకపోవడంతో సామాన్య రైతులు పశువుల కాపరులు మేకలు గొర్రెల కాపరులు అనేక ఇబ్బందులకు పోతున్నప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటి కైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ వెంటనే సందర్శించి మండలంలోని రైతుల బాధలు కష్టాలను తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శ గుడిమే సునీల్ కోరారు.

## పేద విద్యార్థులకు వరం.. మహా గురుకులం

(మొదటి పేజీ తరువాయి)

కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 640 మంది విద్యార్థులతో అడ్మిషన్లను ప్రారంభించడం జరి గిందన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈరోజు భారత దేశం ఆర్థిక అభివృద్ధిలో 4వ స్థానంలో నిలుచుందంటే అందు కు కారణం మన విద్య వ్యవస్థపై మన ప్రభుత్వాలు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల నే అన్నారు. మన పూర్వీక మహా ఋషులు అవలంభించిన ఒక విలువలతో కూ డిన విద్య వ్యవస్థ మన దేశంలో ఇప్పటికీ కొనసాగుతోందని. అలాంటి విద్యా వ్య వస్థే ఈ గురుకుల విద్యాలయ వ్యవస్థ అన్నారు. సమాజంలో పిల్లలకు అద్భుత మైన విద్యను అందించడమే ఒక గొప్ప నాయకుడి నిజమైన బాధ్యత అన్నారు. ఎక్కువగా రాజాకీయ నాయకులు తమ ఊర్లలో మౌలిక సదుపాయాలను కల్పిం చేందుకే. మొగ్గు చూపుతారన్నారు. అయితే మైదుకురు ఎమ్మెల్యే మాత్రం మౌలిక వసతులకంటే ముందు విద్యాలయాన్ని నెలకొల్పితే ఎంతో మంది విద్యావంతులు, వారి ద్వారా ఎంతో మంది ప్రయోజకులు ఎత్పన్నం అవుతారన్న ఆలోచనతో.. మహా గురుకులం అభివృద్ధికి నిరంతరం శ్రమించారన్నారు. ఆయనతో పాటు ఆర్డీవో, అధికారుల కృషీ ఫలితమే ఈ మహా గూరుకులం పరిపూర్ణతకు నిదర్శ నమని ప్రశంసించారు. అందరి సమిష్టి కృషితోనే..మహా గురుకులం లాంటి ఆద ర్శనీయ భవనాలు మన ముందు గొప్ప విద్యాలయాలుగా ఎదుగుతాయ న్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఈ మహాగురుకులం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితా లను అందిస్తోందని, అలాగే 2027 విద్య సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్త మమైన ఫలితాలను అందివ్వాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఈ మహా గురు కులం జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో రెపరిపలాడించే స్థాయికి ఎదగాలని జిల్లా కలె క్టర్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ 2016లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్ట డం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరి గింద న్నారు. కానీ గత ప్రభుత్వంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయ డంలో అలసత్వం వహించిందన్నారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో రెం డు వారాల్లోనే పెండింగ్లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను సమకూర్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా తాజాగా రూ.1.23 కోట్ల వ్యయంతో రోడ్లు, ప్లే గ్రౌండ్, సుందరీకరణ పనులను పూర్తి చేయడం జరి గిందన్నారు. అడ్మిషన్లు పూర్తయ్యేలోపు అన్ని రకాల సిద్ధం చేయాల ని సంబందిత అధికారులను అదేశించారు. మైదుకురు నియోజకవర్గ అభివృద్ధి కోసం.. జిల్లా కలెక్టర్ ఎంతో సహాయ సహకారాలు అందించారని.. అం దుకు ప్రజల తరపున, తనతరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామనన్నారు. మైదుకూరు నియోజకవర్గంలోని 5 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిం చడంలో, అలగానూరు రిజర్వాయర్ కోసం రూ.36 కోట్లను మంజూరు చేయడం జరుగు తుందని హామీ ఇవ్వడంలో, బి.మఠం దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు రూ. 6 కోట్ల విడుదలకు హామీ ఇవ్వడంతో, మహా గురుకులం పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేయడంలో, అలాగే బీ.మఠంలో కబ్జాకు గురైన 10 ఎకరాల స్మశాన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో.. ప్రత్యేక శ్రద్ధ వహించిన ఘనత జిల్లా కలెక్టర్ గారికే దక్కుతుందన్నారు. ఈ విద్యాలయాన్ని కాపాడుకునే బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. అలాగే నియోజకవర్గానికే కా కుండా జిల్లాకే తలమానికంగా రూపుదిద్దుకోనున్న జవహర్ నవోదయ విద్యాల యాన్ని నిర్మించేందుకు పలుగురాళ్ల పల్లె రెవెన్యూ భూమిలో 30 ఎకరాల భూమి ని కేటాయించడం గర్వించదగ్గ విషయమన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మా ట్లాడుతూ సమాజంలో అన్నింటికీ మూలం ఒక్క విద్యనే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ఒక్క పాఠశాల ఎంతో మంది ప్రయోజకులను తీర్చి దిద్దుతుందన్నారు. నేటి విద్యార్థి.. భవిష్యత్తులో ఒక ఉన్నత అధికారిగానో, ఒక




రాజకీయవేత్తగానో, ఒక శాస్త్రవేతగానో ప్రజలకు సేవ చేయవచ్చన్నారు. విద్యాల యాలు దేశ అభివృద్ధికి మూలాల అనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకుని భవిష్య త్వరలో కూడా విలువలతో కూడిన విద్యను అందించే పాఠశాలలను నెలకొల్పాల ని, ఉన్న పాఠశాలలను కాపాడాలని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో చదివిన మేము. మీ ముందు అధికార హోదాలో ఉన్నామనంటే. క్రమశిక్షణ, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, ఉన్నత ఆశయంతో చదవడం వల్లనే సాధ్యం అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యంతో చదవాలన్నారు. గురుకుల విద్యాల యాల జిల్లా కోఆర్డినేటర్ ఉషశ్రీ మాట్లాడుతూ ఒక గ్రామానికి బడి, గుడి ఉంటే ఆ గ్రామం ఆధ్యాత్మికంగా, వివేకవంతంగా అభివృద్ధి చెందడంతో పాటు. ఆ ప్రాంత విద్యార్థులు, మంచి విలువలతో కూడిన విద్యతో పాటు అక్కడి ప్రజలకు సంస్కృతీ సంప్రదాయాలు అలవాడుతాయన్నారు. ఒక దేశం అభివృద్ధి కోరేవారు ఎవరైనా.. ప్రతి గ్రామంలో ఒక బడిని స్థాపించేందుకు ముందుకురావాలన్నారు. సమావేశానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలురు) లో రూ.1.23 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు-సిసి రోడ్లు, విద్యుదీకరణ, ఆట స్థలం, మొక్కల పచ్చదనం పనులకు సంబంధించి. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరు కూరి. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్కుమార్, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధా కర్ యాదవ్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం తరగతి గదులు, హాస్టల్ గదుల వసతులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటిన అనంతరం క్రీడా మైదానం, రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో చివరగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీలు హాస్టల్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసిఎ. నిత్యానందరాజులు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, మైదుకూరు మార్కెట్యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి,కాంట్రాక్టర్ సందీప్ కుమార్ రెడ్డి, ఎస్సై శివ ప్రసాద్, తహసిల్దార్ రాజసింహ నరేంద్ర, ఎంపిడిఓ వీర కిషోర్, దేవస్థానం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ,కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరుడు, మండల తెలుగుదేశం నాయకులు సాంబ శివారెడ్డి, పూజా శివ యాదవ్, మేకల సుధాకర్, నరసింహ గౌడ్ ,నాగయ్య యాదవ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షునిగా తుట్టే రాముయాదవ్



ఖాజీపేట, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో పదవుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. తొలినాళ్లనుండి పార్టీని అంటిపెట్టుకుని ఉంటూ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి సేవలందిస్తున్న యువకులకు పలు పదవులు వరించాయి. అందులో భాగంగా మైదుకూరు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షునిగా ఖాజీపేట మండలం పాటిమీద పల్లె గ్రామానికి చెందిన తుట్టే రాము యాదవ్‌ను నియమించారు. అలాగే ఖాజీపేట మండల ఐటీడీపీ అధ్యక్షునిగా ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామానికి చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చిత్రాల ఏసుపాదం లను నియమించారు. కాగా పదవులు పొందిన రాము యాదవ్, ఏసుపాదంలు  ఈసందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి  తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బొల్లవరం నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో సుపరిపాలన జరిగిందని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, యనమల రామసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు బొల్లవరంలో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ హయాంలో విధ్వంసకర పాలన జరిగిందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా నిర్వీర్యం అయిందన్నారు. ప్రజలు వైసిపి పాలన ను విస్మరించి 164 సీట్లతో కూటమి కి పట్టం కట్టారన్నారు. మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం అన్ని పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాలు సక్రమంగా అందడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ వంటి పథకాలతో చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యనమల సుబ్బిరెడ్డి, పొడావుల వెంకట రమణ, నూర్జహాన్, బేపారి జాకీర్, వద్ది బాలుడు, బద్వేలు శ్రీనివాసరెడ్డి, జబీవుల్లా, బచ్చల ప్రతాప్, మాడెం సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు రక్తదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బొజ్జవారిపల్లె గ్రామంలో నివాసం ఉండే సబియా అనే 65 సంవత్సరాల మహిళ రక్త హీనతతో బాధపడుతూ పొద్దుటూరు పట్టణంలోని గీతాశ్రమము వీధిలోని లక్ష్మీ కిషోర్ ఆసుపత్రి (వరలక్ష్మి ఆసుపత్రి) నందు చికిత్స కొరకు చేరగా అక్కడి వైద్యులు డాక్టర్ జే. కిషోర్ రెడ్డి. సూచన మేరకు ఆమెకు బి పాజిటివ్ రక్తం అవసరమని సూచించగా వారి బంధువులు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా ఆయన స్వయంగా రక్తదానం చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్ ఈశ్వరయ్య




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని తాసిల్దార్ ఈశ్వరయ్య లింగాల మండలంలోని దాదాపు 31  పోలింగ్ కేంద్రాలను విజిట్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎప్పుడు ఎలక్షన్స్ జరిగిన ఎలక్షన్ కు అన్ని విధాల ఫిట్ గా ఉన్నాయా లేదా అనే విధంగా సంవత్సరానికి ఒకసారి ప్రతి ఎలక్షన్ బూతులు విజిట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, మండలంలోని వీఆర్వోలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెయ్యాలి చెల్లికి మళ్లీ పెళ్లి అన్న చందంగా సామాజిక పెన్షన్ల పంపిణీ

**పీసీసీ సభ్యులు అన్వర్ ఎద్దేవా**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి సూపర్ సిక్స్ పథకాలను బూచిగా చూపించి, నేడు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన రెండు మూడు హామీలను మాత్రమే నెరవేర్చి, పెంచిన సామాజిక పెన్షన్లనే ప్రతినెలా చూపించి చెయ్యాలి చెల్లికి మళ్లీ పెళ్లి అన్న చందంగా కూటమి ప్రభుత్వం వ్యవహార శైలి ఉందని కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు అన్వర్ ఎద్దేవా చేశారు. గత పాలకుల వైఫల్యాలను మాత్రమే చూపిస్తూ, కేవలం సంక్షేమం మాత్రమే కాదు అభివృద్ధి కూడా దానికి తోడు అవ్వాలని చెబుతున్న కూటమి ప్రభుత్వం, అభివృద్ధిని ఒకే దగ్గర కేంద్రీకృతం చేసి సంక్షేమ పథకాల్లో భాగంగా సామాజిక పెన్షన్ ను అనేకసార్లు చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతుందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇచ్చినటువంటి మిగతా హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇదిగో అదిగో అంటూ ఊరిస్తున్న మహిళలకు ఉచిత బస్సు హామీ పథకం, యువతకు నిరుద్యోగ భృతి, 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్, మహిళలకు నెలకు 1500 రూపాయలు, ప్రతి పేదవానికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఇలాంటి అనేక పథకాలను విస్మరించి సామాజిక పెన్షన్లు తాము ఒక్కరమే ఇచ్చామనే విధంగా కూటమి ప్రభుత్వం ప్రతినెలా చూపించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. చెప్పినటువంటి ప్రతి ఒక్క హామీని త్వరలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సుపరిపాలనలో తొలి అడుగు, టిడిపి ఇంటింటి కార్యక్రమం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి బుధవారం 21వ డివిజన్లో నిర్వహించి, క్షేత్రస్థాయిలో పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా, సంతృప్తి చెందుతున్నారా స్థానికుల నుండి తెలుసుకోవడమే కాక, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సర్వే నిర్వహించగా, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి టిడిపి నాయకులతో కలిసి 12వ డివిజన్లో పాలనపై ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పిన హామీలన్నీ చంద్రబాబు ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తున్నారని, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతల కు ఎటువంటి ముప్పు వాటిల్లదని, ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో

# ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

**ఎంపీడీవో రామకృష్ణ**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:**  మండలంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సంఖ్య పెంచాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపీడీవో సభ భవనంలో ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూలీల సంఖ్యను పెంచాలన్నారు. మొక్కల పెంపకం, కూలీలకు సరాసరి వేతనం, ఇంకుడు గుంతలు, మొదలగు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్  అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

నెంబర్ 39 లో ఎటు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారని గుర్తించి వాటిని వెంటనే జేసీబీ యంత్రాలతో కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలు చేపడితే తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించి విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడటంతో వారిని స్థానికులు అభినందిస్తున్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సర్పంచ్  సుధాకర్ ఇంటింటి ప్రచారం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టి ఇన్చార్జి రితిష్ రెడ్డి ఆధ్వర్యంలో  అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి బుధవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ వర్షంలో ప్రతి ఇంటికి తిరిగి వివరించడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ తల్లికి వందనం ప్రజల్లో సక్సెస్ అయిందని, అలాగే ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నిటిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు.
ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, చెన్ను రమణ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి విజన్ ప్లాన్ పై దృష్టి పెట్టండి!

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** జిల్లాలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ లో స్వర్ణ ఆంధ్ర విజన్-2047 లో బాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్,నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నియోజకవర్గ స్పెషల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ2047 తీసుకురావడం జరిగిందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా, నియోజకవర్గ,మండలాల అభివృద్ధి విజన్ ప్లాన్‌పై ప్రతి ఒక్క నియోజకవర్గ స్పెషల్ అధికారులు,మండల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీరో పావర్టీ, పీ4 పాలసీలను అధికారులు అర్థం చేసుకొవాలన్నారు.మనం సమాజం ద్వారా అభివృద్ధి చెందుతున్నామని ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి ఎంతోకొంత సేవలు అందించాలన్నదే పి 4 పాలసీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ పాలసీ ద్వారా గ్రామాల్లో ఉన్న నిరు పేదలను కనీస స్థాయికి తీసుకురావాలన్నారు. బాగా అభివృద్ధి చెందిన రైతులు ఇతర రైతులకు మెలకువలు నేర్పించి సహకారం అందించం, సమాజంలో విజయవంతమైన వారు ఇతరులకు సహకారాన్ని అందించడం,నాలెడ్జ్ షేరింగ్ లాంటి అంశాలు పి4 పాలసీలో ఇమిడి ఉన్నాయన్నారు. అలాగే ప్రతి గ్రామం , మండలాలలో మార్గదర్శులను గుర్తించే చర్యలను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు 76 వేలకు పైగా బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలకు హ్యాండ్ హెూల్డింగ్ ఇచ్చి పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. అలాగే మార్గదర్శిల కాన్సెప్ట్ ను అధికారులు పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో మండలాల్లో విజయవంతమైన రైతు పారిశ్రామికవేత్త, టీచర్, సాఫ్ట్వేర్ ఉద్యోగి, స్వయం సహాయక సంఘం సభ్యులు ప్రతి ఒక్కరూ మార్గదర్శులేనున్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఫీల్డ్ స్థాయిలో విజిట్ చేసి బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చేలా కృషి చేయాలన్నారు.

**వచ్చే కాలం కీలకం.. ప్రధాన రంగాలపై ప్రత్యేక దృష్టి..**

వచ్చే 4 సంవత్సరాలు కీలకమని ప్రధాన రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని అమలు చేయాలన్నారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామికా భివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వనరులను వినియోగించుకుని అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం జిల్లా, నియోజకవర్గ విజన్ ప్లాన్ అమలులో బాగంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాలలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. మండల స్థాయి అధికారులు మండల విజన్ డాక్యుమెంట్స్ రూపొందించి ప్రెజెంటేషన్ ఇవ్వాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధించడానికి జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అనుగుణంగా సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్యా, ఇన్చార్జి డి ఆర్ వో వెంకటపతి, డి ఆర్ డి ఎ పి డి రాజ్యలక్ష్మి, కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్, బద్వేలు ఆర్టీవో చంద్రమోహన్, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ,,డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణపై అవగాహన వర్క్‌షాప్

### మండల స్థాయి అధికారుల పాత్రపై చర్చ




**కడప – మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాట్సల్యా పథకంలో భాగంగా, బాలల రక్షణలో కీలకంగా వ్యవహరించే అధికారులైన తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు), బాల సంక్షేమ పోలీస్ అధికారులు, మండల విద్యా అధికారులు పాత్రపై విశేష అవగాహన వర్క్‌షాప్ బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌ను జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి ప్రారంభించి, బాలల రక్షణలో ప్రతి విభాగం సమన్వయం అవసరమని పేర్కొన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల్లో వీరందరి పాత్ర ఎంతో కీలకమని, జేజే చట్టం – 2015, పిఓసిఎస్ఓ చట్టం – 2012, బాలల వివాహ నిషేధ చట్టం వంటి చట్టాల అమలులో ఈ అధికారుల బాధ్యతలు స్పష్టంగా ఉండాలని అన్నారు.

**వర్క్‌షాప్‌లో ముఖ్యాంశాలు..**

పిల్లలకు మానవీయ దృక్పథంతో సేవలు అందించడం.బాలల వివాహాల నిరోధంలో తహసీల్దార్ల సహకారం.సంక్షేమ పథకాల అమలులో మండల అభివృద్ధి అధికారుల పాత్ర. బాలలపై నేరాల విచారణలో బాల సంక్షేమ పోలీస్ అధికారుల బాధ్యతలు. స్కూళ్లలో బాలల రక్షణపై మండల విద్యా అధికారుల పాత్ర, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం వర్క్ షాప్ నందు పాల్గొన్న అధికారులు అందరికీ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ సాధికారిత అధికారినీ డి .శ్రీలక్ష్మి సర్టిఫికెట్స్ ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారులు, సమాజ సంక్షేమ శాఖ ప్రతినిధులు, బాలల హక్కుల పరిరక్షణలో పని చేసే స్వచ్ఛంద సంస్థలు, మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు..చివరగా, అన్ని విభాగాల సమన్వయంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## పొలంపిలుస్తుంది కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని దొండ్లవాగు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలసి రైతులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో, రమేష్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా తాము సాగు చేస్తున్న పంటలలో వచ్చిన చీడ పీడల సమస్యలుగురించి ఎప్పటికపుడు వ్యవసాయ అధికారి సూచనలు సలహాలు పాటించి తదనుగుణంగా మందులు పిచికారీ చేసుకావాలని రైతులకు తెలియచేశారు. అదే గ్రామంలో చప్పిడి కొండ రెడ్డి సాగు చేస్తున్న వేరుశెనగ పంటను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల ప్రకృతిని కాలుష్యం చేయడము తో పాటు, అధిక ఖర్చు చేస్తు, నాణ్యత లేని పంట ఉత్పాదన లను సాగు చేస్తున్నారు. భావి తరాలకు మంచి నేల, మంచి ఆహారం అందించాలి అంటే, ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహణ పెంచుకోవాలి, అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించడం కోసం వివిధ పంటలలో వాడే ఘన, ద్రవ జీవామృతం తయారు చేయడం వంటి అంశాలను తెలిపి, వారి ముందే ద్రవ జీవామృతం తయారు చేసి చూపించడం జరిగింది. అలాగే బిజామృతం తోటి విత్తన శుద్ధి చేసుకుంటే వేరు కుళ్ళు వంటి తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవచ్చు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది హరిత,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా ఇంటింటి ప్రచారం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి బుధవారం మైదుకూరు నంద్యాల రోడ్డు లోని 18వ వార్డులో ప్రతి ఇంటికి తిరిగి వివరించడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ తల్లికి వందనం ప్రజల్లో సక్సెస్ అయిందని, అలాగే ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నింటిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, మార్కెట్ యాడ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, ధనపాల జగన్, బండి అమర్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 61 లక్షలతో అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమిపూజ

### పేదలకు అందుబాటులో అన్న క్యాంటీన్ – పుత్తా



**కమలాపురం, మేజర్‌న్యూస్:** తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో రూ.61 లక్షలతో నిర్మించనున్న అన్న క్యాంటీను టిడిపి రాష్ట్ర ఉఫాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం 5 రూపాయలకె భోజనం అందిస్తుందన్నారు. నిరుపేదలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని గుత్తేదారని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రమణమూర్తి, డిఈ కావ్య, ఏఈ తిరువంగళప్ప, నగర పంచాయతీ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్లారెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి,మర్రి వెంకట రమణ, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వనిపెంట గ్రామంలో గల బిసి బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలతో పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఆమె కలెక్టరుకు వివరించగా ఆయన పాఠశాలలో విద్యార్థుల హాజరు విషయంలో కఠినమైన నిర్ణయం తీసుకోవాలని విద్యార్థులు క్రమము తప్పకుండా హాజరయ్యే విధంగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు ఆ పాఠశాల టీచర్ల మీద ప్రధానోపాధ్యాయుల మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆటంకం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా కూడా అట్టి వారి పైన చర్య తీసుకునే బాధ్యత ప్రధానోపాధ్యాయురాలు కుంటుందని గుర్తు చేశారు. ఎవరైనా ఆటంకం కలిగిస్తే అట్టి వారి పైన తగు చర్యలు తీసుకునే విధంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయులను డిస్మిస్ చేసే అధికారం ప్రధానోపాధ్యాయురాల కుంటుందని గుర్తు చేశారు. ఎవరైనా విద్యార్థులు ఇప్పటివరకు స్కూలుకు రాని పక్షంలో అట్టివారికి సోమవారం వరకు టైం కేటాయించి ఆ లోపల రాని వారి స్థానంలో కొత్త విద్యార్థులను చేర్చుకునే విధంగా ఆదేశించారు. ప్రిన్సిపాల్ ప్రస్తుతం పాఠశాలలో 480 మంది విద్యార్థులకు పాఠశాలల అవకాశము ఉందని ప్రస్తుతం 356 మంది మాత్రమే ఉన్నారని 59మంది విద్యార్థులు ఆప్షన్ లో ఉన్నారని కలెక్టర్ కు తెలియపరిచారు. రాజకీయ జోక్యాన్ని వదిలివేయాలని స్కూలు యొక్క నియమ నిబంధనలకు లోబడి పాఠశాలలో విద్యార్థులను చేర్చుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, కటారి కృష్ణ, చాపాడు టిడిపి మండల అధ్యక్షుడు పల్లవోలు సుధాకర్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, కటారి వీరన్న, మిల్లు శ్రీను మరియు మండల స్థాయి అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై చర్యలలో జాప్యమేల !

## స్పందించకపోతే 9న డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా

## యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఇటీవల విద్యాశాఖ చేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నందు ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు డి.గంగిరెడ్డి, సావిత్రమ్మలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ప్రశ్నించారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే జులై 9వ తేదీ కడప డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. బుధవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్‌కు యుటిఎఫ్ కడప జిల్లాశాఖ పక్షాన ధర్నా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల్లో కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు చట్టాన్ని బేఖాతాలు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఇష్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. బదిలీల కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంఈఓ ల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారని వారు పేర్కొన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్ధ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించారన్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టగా ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని సవరించడంతోపాటు, నిర్లక్ష్యానికి, అక్రమాలకు బాధ్యులైన కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై తక్షణమే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశఖధికారి హామీ ఇచ్చారన్నారు. ఎంఈఓ ల వైఖరిపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ లకు సైతం యుటిఎఫ్ పక్షాన ఫిర్యాదుచేశామన్నారు. బదిలీల కౌన్సిలింగ్ పూర్తయి 20రోజులు దాటినా ఇంతవరకు ఎంఈఓ లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 10వ తరగతి పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి మూడు మాసాలు కావస్తున్నా చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. తక్షణమే పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రెండు డిమాండ్లపై జూలై 9వ తేది డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

# బనకచర్ల ఆలోచన విరమించుకోండి

## సుపరిపాలన కాదు..దుష్పరిపాలన

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి నిరాకరించిన నైపథ్యంలో ఇప్పటికైనా పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. దీనిపై ఆచరణ సాధ్యం కాదని, రాష్ట్రానికి గుదిబండ అవుతుందని తొలినుంచీ కాంగ్రెస్ చెబు తోందన్నారు. టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాల ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యంతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, ఈ ప్రాజెక్టు వల్ల శాస్వతంగా అప్పుల ఊబిలో కూరుకు పోతుందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత ఎస్టిమేట్ రూ. 81,900 కోట్లు, పూర్తి అయ్యే లోపల రూ. 4 లేదా 5 లక్షల కోట్లు అవుతుందన్నారు. ఇప్పటికే నిధులు లేక తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ సాగునీటి ప్రాజెక్టులు దశాబ్దాలుగా పూర్తి కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పోలవరం-బనకచర్ల ప్రతిపాదనను విరమించి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు.

# చిరుధాన్యాల సాగులో మెలకువలు, నిర్వహణపై శిక్షణ




ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లి గ్రామంలో బుధవారం ఎరువాక కేంద్రం, కడప వారి ఆధ్వ ర్యంలో చిరుధాన్యాల సాగులో మెలుకుల, సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగార్చన నిర్వహించారు. గ్రామంలోని మహిళలు నిరుద్యోగ యువత కోసం మెరుగైన ఆరోగ్యం వ్యవస్థాపక అభివృద్ధి కోసం చిరు ధాన్యాల సాగులో కీలక నిర్వహణ పద్ధతులపై షెడ్యూలు కులాల ఉపప్రణాళిక పథకం క్రింద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ప్రాధాన్యత గురించి ఏరువాక కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ అంకయ్యకుమార్ మాట్లా డుతూ వ్యవసాయ పరిస్థితి ఏమైనప్పటికీ పండించ గల పంట చిరుధాన్యాలు అని తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో పండించగల పంట చిరుధాన్యాలు అని, ఈ పంటను వర్షాధార పంటగా కూడా పండించవచ్చునన్నారు. చిరుధాన్యాలలో పురుగు తెగుళ్లు చాలా తక్కువ అని తెలియచేసారు. మండల వ్యవ సాయ అధికారిణి నాగార్చన మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్ల వాడకం, యాంత్రి కరణ ఆవశ్యకత, వ్యవసాయంలో డ్రోన్‌ల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఖరీఫ్ సీజన్లో విత్తనాల రాయితీ గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. డాక్టర్ ప్రశాంతి సైంటిస్ట్ కమ్యూనిటీ సైన్స్ చిరుధాన్యాల రకాలు ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిపారు. అన్ని వయసుల వారు చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాలని ఆమె అభ్యర్థించారు. చిరుధాన్యాలు పేగు ఆరోగ్యానికి, రక్త పోటును తగ్గించడానికి, డయాబెటిస్, ఎముకల ఆరోగ్యానికి వాటికి మంచిదని తెలియచేస్తూ చిరుధాన్యాల విలువ జోడింపును ఉపయోగించి చిన్న తరహా వ్యాపారం గురించి ప్రత్యేకంగా తెలియచేశారు. శిక్షణ కార్యక్రమానికి మహిళలు ఆసక్తితో పాల్గొన్నారు. కార్యక్రమంలో జొన్నలతో బిస్కెట్స్ ఎలా తయారు చేయాలో కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తెలియ జేశారు. కార్యక్రమంలో ప్రొజెక్టర్ సహాయంతో వివిధ వీడియోల ద్వారా పాల్గొన్న మహిళలకు చిరుధాన్యాల వివిధ వంటకాలు తయారీ గురించి అవగాహనతో కూడిన శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో రేష్మ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ గానమే నా ప్రాణం

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప నగరంలో నీ గానమే నా ప్రాణం పేరుతో అయ్యప్ప అఖండ నామ సంకర్తీన కార్యక్రమం ఘనంగా జరిగింది. కడప నగర శివార్లలోని డీఎస్ఆర్ కల్యాణ మండపంలో అఖిల భఋూరత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మూడు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్త బృందం పాల్గొంది. తొలుత రాజ్‌దేశ్‌పాండే కాషాయ ధ్వజా రోహణం చేసి భక్తి శ్రద్ధలతో గోపూజ చేశారు. ఈ సందర్భంగా ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఏకధాటిగా అయ్యప్పస్వామి అఖండ నామ సంకీర్తన కొనసాగింది. అయ్యప్ప భక్తులు భజనలు, పాటలు భక్తులను భక్తి పారవశ్యంతో నింపాయి. సాయంత్రం అయ్యప్పస్వామికి అభిషేకం, పడిపూజ కార్యక్రమాలు, గురుస్వాముల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా అతిథులకు సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర



అధ్యక్షులు దేశు వెంకటరెడ్డి, కార్యదర్శి వాసు గురుస్వామి, జిల్లా అధ్యక్షులు దేవతి శంకరయ్య, నందారపు చెన్నకృష్ణారెడ్డి తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు బాలకృష్ణారెడ్డి, శ్రీ రంజన్‌రెడ్డి, వెంకట సుబ్బయ్యతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# బొల్లవరం నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో సుపరిపాలన జరిగిందని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, యనమల రామసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు బొల్లవరంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ హయాంలో విధ్వంసకర పాలన జరిగిందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా నిర్వీర్యం అయిందన్నారు. ప్రజలు వైసిపి పాలన ను విస్మరించి 164 సీట్లతో కూటమి కి పట్టం కట్టారన్నారు. మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం అన్ని పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాలు సక్రమంగా అందడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ వంటి పథకాలతో చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యనమల సుబ్బిరెడ్డి, పొడావుల వెంకట



రమణ, నూర్జహాన్, బేపారి జాకీర్, వద్ది బాలుడు, బద్వేలు శ్రీనివాస రెడ్డి, జబీవుల్లా, బచ్చల ప్రతాప్, మాడెం సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ శీలం వెంకటేశ్వర్ రెడ్డి మృతి



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామానికి చెందిన మాజీఎంపీటీసీ సభ్యులు టిడిపి నాయకులు శీలం వెంకటేశ్వర రెడ్డి (56) అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం తెల్లవారు జామున అనారోగ్యంతో హైదరాబాదులో ఏఐజి హాస్పిటల్ నందుచికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. 2006లో కాంగ్రెస్ పార్టీ ఎంపీడీ సభ్యులుగా గెలుపొందారు. మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డికి ముఖ్య అనుచరులుగా ఉండి డియల్ రవీంద్ర రెడ్డితో పాటు టిడిపిలో చేరారు. కృష్ణంపల్లె గ్రామంలోని వారి స్వగృహం నందు వెంకటేశ్వర్‌రెడ్డి మృతదేహానికి మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, టిడిపి నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

### పెండ్లిమర్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా జిల్లాలలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికులను వారి ఆరోగ్యాల పరిస్థితులను గుర్తించి వారికి భద్రతను పెంచి రాబోయే రోజుల్లో మరింత గౌరవ వేతనంపెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో పంచాయతీరాజ్ వ్యవస్థను అభివృద్ధి చేసి జిల్లా నియోజకవర్గ మండలాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్మికులు సగటు 12 వేల వేతనంతో కుటుంబాలు పోషించు కోలేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య, కార్మికులు వారి పిల్లల కు తల్లికి వందనం పథకం అమలు కాకపోవడం అలాగే ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించలేదు. పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కాంగ్రెస్ ఏపీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కడప జిల్లా పెండ్లిమర్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్‌బాషా. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీఈడీ పరీక్షలు ప్రారంభం

### తనిఖీ చేసిన వైవియూరిజిస్ట్రార్ ఆచార్య పద్మ, సీఈ ఆచార్య కేవిస్వీ కృష్ణారావు



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ బీఈడీ కళాశాలల రెండో సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులకు పరీక్షలు బుధవారం జిల్లావ్యాప్తంగా 16 కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పిపద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్వి కృష్ణారావుతో కలసి తనిఖీ చేశారు. కడపలోని శ్రీహరి డిగ్రీ కళాశాల, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. 4,551 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వారు తెలిపారు. విశ్వవిద్యాలయం నుంచి ప్రతి కేంద్రానికి అబ్జర్వర్లను పంపామని, హైపవర్ కమిటీ పరీక్షలను పర్యవేక్షిస్తుందని తెలిపారు.

## ఉద్యోగ జీవిత ప్రయాణంలో బదిలీలు సాధారణం హెచ్ఎం శివమునెమ్మ



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఉద్యోగ జీవిత ప్రయాణంలో పదోన్నతులు, బదిలీలు సర్వసాధారణమని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ అన్నారు. బుధవారం ఆ పాఠశాల ఆవరణంలో విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదోన్నతులపై వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన కె. రామచంద్రారెడ్డి, రాజశేఖర్, చంద్రమోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సతీష్, రామ్మోహన్ రావు, బాబు, ఇమామి ఇంతియాజ్, ఒన్నూరు బాషా, ప్రసాద్, జయప్రద, బాలాంజనేయులు, ఫ్రాన్సిస్ రవి కుమార్, హరినాథ్, ప్రభాకర్, శ్రీనివాసులు, వెంకట ప్రసాద్, సుబ్బరాయుడు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బందికీ హెచ్ఎం శివమునెమ్మ అధ్యక్షతన పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో విడ్కోలు పలికారు. హెచ్ఎం మాట్లాడుతూ ఎక్కడ విధులు నిర్వర్తించిన గుర్తింపు తెచ్చుకునే విధంగా పని చేయాలని కోరారు. పాఠశాల సిబ్బంది పరస్పర అవగాహనతో నడుచుకున్నప్పుడే ఆ సంస్థ అన్ని విజయాలు సాధించ గలుగు తుందన్నారు. తమ వంతు సహాయ సహకారాలు అందించి, పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బదిలైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విధ్యార్థులు క్రమశిక్షణతో మెలిగి నప్పుడే ఉపాధ్యాయుల నుంచి నాణ్యమైన విద్యను నేర్చుకోవచ్చని, ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యసిస్తే లక్ష్యాన్ని సాధించగలమని సూచించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మాన వేడుకలు



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కోవరం గుట్టపల్లిలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎన్. రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్రకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంతి, లక్ష్మీ గౌరి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎస్ భాస్కర్ రెడ్డి, జి. రాజేశ్వరరెడ్డి మరియు సిఆర్‌పి సురేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ ఎం సి చైర్మన్ పి శివకుమార్, వైస్ చైర్మన్ వి. పావని,విద్యార్థులు, తల్లిదండ్రులు సన్మానం చేసారు. కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యా యుడు అంగడి నాగేంద్ర పాఠశాల లోని 40 మంది విద్యార్థుల కు విద్యాసామాగ్రిని అందచేశారు. కోవ రంగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనూజివీడులో ఐఐఐటిఐ సీట్ తెచ్చుకొన్న తన శిష్యు రాలు పి. లాస్యను అభినందిస్తూ బలపనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మురళీకృష్ణ ద్వారా 5000 రూపాయలు కానుక గా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎన్. రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర, రాజేశ్వరరెడ్డి, ఎన్ ఎస్‌భాస్కర్ రెడ్డి, ప్రశాంతి, లక్ష్మీ గౌరి,బలపనూరు జెడ్‌పిహెచ్ఎస్‌హెచ్ ఎంబి మురళి కృష్ణ,పి ఎస్ హెచ్ఎమ్‌పి. శ్రీనివాసులు, సిఆర్‌పి సురేంద్ర నాథరెడ్డి, కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పి. శివకుమార్, వి.పావని సుబ్బారాయుడు పాల్గొన్నారు

## ఏం సాధించారని టిడిపి ఇంటింటికి సుపరిపాలన

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ



**బద్వేల్ మేజర్ న్యూస్ ..** ఏడాది పాలనలోకూటమి ప్రభుత్వం సాధించారని ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం చేస్తున్నదో సమా ధానం చెప్పాలి అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో ఘోరంగా విఫలమైందని, ఏడాది పాలనలో ఏం సాధించారని ఇంటింటికి సూపర్ పాలన పేరుతో వస్తున్నారో సమాధానం చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్, చంద్రమోహన్ రాజులు డిమాండ్ చేశారు. స్థానిక బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రతి ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా, నిరుద్యోగ భృతి లాంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి నేటికీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గావస్తున్న ఒక్క పింఛను పెంపు తప్ప మిగతా ఏ ఒక్క పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, ఇప్పటివరకు అమలు చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మరియు తల్లికి వందనం నిధులు 20 శాతం పైగా అర్హులకు అందలేదన్నమాట వాస్తవం కాదా? సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నేటికీ 50 సంవత్సరాల దాటిన వారికి ఇస్తామన్న పింఛను పథకం, రైతు భరోసా, నిరుద్యోగ భృతి పథకాలు ఏమాయనో సమాధానం చెప్పగలరా అని వారు ప్రశ్నించారు. మొన్న కడపలో ఘనంగా నిర్వహించిన మహానాడు వేదికగా ఒక వారంలోపే కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభమవుతాయని నేటికీ నెల దాటుతున్నా ఎందుకు ప్రారంభం కాలేదో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సభలోను గత ప్రభుత్వ విధివిధానాలు కరెక్టుగా లేవని విమర్శిస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు నేడు సూపర్ సిక్స్ పథకాల అమలులో కూడా గత ప్రభుత్వ విధానాలనే అవలంబించడం చూస్తుంటే వారికి మీకు పాలనలో తేడా ఏమీ లేదని భావించాల్సిన పరిస్థితి ప్రజల్లో కలుగుతున్నదని వారు విమర్శించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో సాక్షాత్తు రాష్ట్ర హోం మంత్రికే భోజనంలో బొద్దింక రావడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి పథకాల అమలులో ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదని వారు ఘాటుగా విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల పూర్తిస్థాయి అమలు చేసిన తర్వాతే ప్రజల్లోకి రావాలని లేని పక్షంలో ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు జకరయ్య నియోజకవర్గ నాయకులు రామరాజు, బాబు, విజయ రావు, జయరామరాజు విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అనిల్ ఏరియా నాయకులు శంకర్, బన్నీ పార్టీ పట్టణ నాయకులు గంట మహబూబ్ బాషా, పాండు, పోలయ్య, శాంసన్, గురప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ప్రైవేటు విద్యా సంస్థల బంద్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ, సాయిబాబా విద్యా సంస్థల చైర్మన్ రామచంద్రారెడ్డి కోరారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగరం లోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలపై అధికారుల వేధింపులకు అధికమయ్యాయన్నారు. ప్రభుత్వానికి తమ సమస్యలను తెలిపేందుకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో లక్షలాది మంది పనిచేస్తున్నా రన్నారు. రాష్ట్రంలో 55 శాతం విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థలు విద్యాబుద్దులు నేర్పుతున్నాయన్నారు. ఇందుకు సంబంధించి 4 లక్షలకు పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. పేద వర్గాలకు సంబంధించి 25 శాతం పిల్లలకు ఉచితంగా చదువు చెప్పాలని కేంద్ర ప్రభుత్వ యాక్టు ఉన్నా అందులోని పూర్తి స్థాయి నిబంధనలు అధికారులు పాటించడం లేదన్నారు. అలాంటి విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ అందించాల్సి ఉందన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి 90 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తుండగా, అందులో సగం ఇవ్వాలని తాము కోరుతున్నా మన్నారు. అయితే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం దారుణ మన్నారు. ఈ యాక్టు అనేకచోట్ల దుర్వినియోగమవు తోందన్నారు. చిన్నచిన్న విషయాలను అడ్డుపెట్టుకుని అధికారులు బెదిరింపు ధోరణి తో వ్యవహరించడం తగదన్నారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న వారి పట్ల ఇలా వ్యవహరించడం ఏమాత్రం తగదన్నారు. ఇలా అనేక సమస్యలతో నిర్వహిస్తున్న బంద్‌కు విద్యార్థుల తల్లిదం డ్రులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యాలు గంగయ్య యాదవ్, శివశంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇలియాస్ రెడ్డి పాల్గొన్నారు.

# సామాన్యుడు నడ్డి విరుస్తున్న కరెంట్ చార్జీలు

## కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ విద్యుత్ బిల్లులు ముట్టుకోకుండానే షాక్ కొడు తున్నాయి అని కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత కొన్ని నెలలుగా విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నా యని సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోతున్నారు అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు కూడా వస్తున్న వేల రూపాయల కరెంటు బిల్లు ఎలా కట్టగలనని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ ఇంత కరెంటు బిల్లు చూడలేదని ఘోరంగా విద్యుత్ ఛార్జీలు పెరిగా యన్నారు. ఎన్నిసార్లు విద్యుత్ కార్యాలయానికి సంప్రదించినప్పటికీ.. న్యాయం జరగలేదంటూ సామాన్య ప్రజలు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

## వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

**చక్రాయపేట మేజర్ న్యూస్:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చక్రాయపేట మండలం వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుప్పం గ్రామంలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిలో సస్యరక్షణ, కాలిబాటలు, పిఎం ఫసల్ భీమా, అన్నదాత సుఖీభవ తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో ఆశించే చీడపీడల నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందులను వినియోగించరాదన్నారు. ఇలా వాడటం ద్వారా తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని, పంట దిగుబడి తగ్గుతుందన్నారు. అలాగే సేంద్రీయ సాగుపై దృష్టి సారించి, ఆరోగకరమైన పంటలను పండించాలన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ ప్రతాప్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కాషాయాలు, ద్రావణాలు తదితర



పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ యాగవేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కడప నగర డివిజన్, వార్డు ఇన్‌ఛార్జి పదవికి దరఖాస్తుల ఆహ్వానం

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో కడప నగరంలోని (1 నుండి 50) డివిజన్ ఇన్చార్జ్ పదవి నియామానికి 2026 ఎన్నికల నిమిత్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను గౌరవించే వారు, రాజకీయ ఆశయాలు కలిగిన వారు దరఖాస్తు చేసి పార్టీలో చురుకుగా పాల్గొనవచ్చునని ఆమె పిలుపునిచ్చారు. కొత్త ముఖాలకు నాయకత్వంలో అవకాశ మివ్వాలన్న ఉద్దేశంతో పార్టీ సంస్కరణలు చేపట్టుతోందని, కడప నగరంలో పార్టీ మళ్లీ బలోపేతం కావాలంటే నిష్ఠతో కూడిన నాయ కత్వం అవసరమని పేర్కొన్నారు. "కాంగ్రెస్ పార్టీ నిబద్ధత, నైతికత, ప్రజాస్వామ్యం మరియు ధర్మనిరపేక్షత వంటి విలువలపై నిలబడి ఉంది. ఈ విలువలపై నమ్మకమున్నవారు, పార్టీ బలోపేతానికి తమ సమయం, శ్రమ, వనరులను అంకితం చేయదలచినవారు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ముందుకు రావాలి" అని విజయజ్యోతి అన్నారు. ఇలాంటి వ్యక్తులకు కాంగ్రెస్ మంచి వేదికని కల్పిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఆసక్తిగల అభ్యర్థులు జూలై 5, 2025(శనివారం)లోగా తమ దరఖాస్తులను "జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ఇందిరా భవన్, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, 1/27-9, ఏపీ.వాచ్‌బీకాలనీ, కడప"అనే చిరునామాకు సమర్పించగలరు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్: 8106112679 (ఉదయం10 నుంచి సాయంత్రం 5గంటల వరకు).

# కొలువుదీరిన పీర్లు

## గ్రామాలలో ప్రారంభమైన మొహరం వేడుకలు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్** ఎర్రగుంట్ల మండల పరిధిలోని గ్రామాలలో మొహరం వేడుకలు ప్రారంభమైనవి ఆయా గ్రామాలలో పీర్ల చావిడి యందు పీర్లు కొలువుదిరినవి. ఎర్రగుంట్ల చిలమకూరు గ్రామాలలో ప్రతి ఏటా మొహరం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు . ఇప్పటికే పీర్ల చావడీల్లో కొలువైన పీర్లకు ఈ వారం రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మొహరం పండుగ అనంతరం పీర్లను శుభ్రపరిచి ప్రత్యేకమైన చెక్క పెట్టెలలో భద్రపరుస్తారు. మొహరం రోజులు ప్రారంభం కావడంతో పెట్టెల్లో భద్రపరిచిన పీర్లను ప్రత్యేక అలంకరణలో పీర్ల చావడీల్లో ఉంచారు. హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా గ్రామాలలో ఎంతో భక్తిశ్రద్ధల తో ఈ పీర్ల ఊరేగింపులో పాల్గొంటారు. పీర్ల చావడీల వద్ద గుండాలు ఏర్పాటు చేస్తారు.

# దళితుల భూమి సమస్యను పరిష్కరించాలని, ఒంటికాలిపై నిరసన

## దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప చిన్నచౌకు పొలం లోని 919/ 1, సబ్ డివిజన్ 1145, 1146లోని భూమి దళితులకు చెందినది మా భూమిని మాకు అప్పజెప్పాలని, ఆ భూమిని ఆక్రమిం చిన అగ్రకులాల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయం నందు 17 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తా ఉంటే అధికారులలో ఎటువంటి స్పందన రాలేదని దానికి నిరసిస్తూ వంటి కాలిపై నిలబడి నిరసనను తెలియజేశారు. బుధవారం దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు 17 రోజు యాదవిధిగా దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ, వినతి పత్రాల రూపంలో అధికారులకు తెలియజేసిన సమస్యలను వారు పరిష్కరిస్తూ ఉంటారని, అవే సమస్యలను పరి కార్యాలయం ఎదుట 17 రోజులుగా తిండి నిద్ర మానుకొని సమస్యను పరిష్కరించాలని వయే బారాన్ని లెక్క చేయక నిరాహార దీక్షలు చేస్తా ఉంటే ఎందుకు అధికారులు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. దళితులు నాలుగు రోజులు దీక్షలు చేసి పోతారులే అనే ఆలోచన అధికారులు ఉంటే అది సరైనది కాదని! మా సమస్యను పరిష్కరించే అంతవరకు దీక్షలను విరమించి ప్రసక్తే లేదని రోజులకు గడిచే కొద్ది కలిసివచ్చే రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపు కొని మరింత ఉద్యమాన్ని చేస్తామని ఆయన తెలిపారు. దీక్షలో కూర్చు న్న వారు బాలకృష్ణ,జి ఓబులేసు, చిన్న సుబ్బయ్య, హను మంతు, ఓబులేసు కార్యక్రమంలో మడగలం ప్రసాద్, మధు, పాలమ్మ పాల్గొన్నారు.

# చిలంకూరులో చేపట్టిన పారిశుద్ధ్య పనులు

## సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన ఎంపీడీవో



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో ఎట్టకేలకు పారిశుధ్య పనులను ఎంపీడీవో వెంకటరమణయ్య చేపట్టారు. ఈ నెల 1వ తేదీన "గ్రామాలలో లోపించిన పారిశుధ్యం" అనే కథనం సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. ఈ కథనంనకు స్పందించి బుధవారం ఎంపీడీవో వెంకటరమణయ్య చిలంకూరు గ్రామాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా ముద్దనూరు రోడ్డులో నెలకొని ఉన్న పారిశుధ్యంను దగ్గర ఉండి తొలగింపజేశారు. అలాగే గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులకు కార్యదర్శికి ఆయన ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ అధికార ఉద్యోగ సిబ్బందిపై ఉందని ఆయన తెలియజేశారు.

# పారిశుద్ధ్యంపై స్పందించిన ఎర్రగుంట్ల కమిషనర్

## ఎర్రగుంట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పారిశుద్ధ్య పనులు

## ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అక్కడ సిబ్బందికి కమిషనర్ ఆదేశం

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో లోపించిన పారిశుధ్యం పై ఎర్రగుంట్ల కమిషనర్ శేషఫణి స్పందించారు .బుధవారం ఉదయం మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సిబ్బందితో బస్టాండ్ ఆవరణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులు తిరుగుతూ ఉంటారని అక్కడ పారిశుద్ధ్యం పనులు శుభ్రముగా చేపట్టాల్సిన అవసరమా ఉందన్నారు. అంతే కాకుండా బస్టాండ్ ఆవరణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడ మెయింటెనెన్స్ చేసే సిబ్బందికి ఆదేశించారు. బస్టాండ్ వెనక వైపున ఎవరూ కూడా బహిర్భూమికి వెళ్ళకూడదని తెలియజేశారు. బస్టాండ్ ఆవరణం ప్రయాణికులకు అహ్లాదకరమైన వాతావరణము ఉండే విధంగా చూడాలన్నారు.



# నిధుల దుర్వినియోగంపై గ్రామ సభలో నిలదీసిన ప్రజలు

### అధికారులతో ప్రజలు వాగ్విద్వాదం..

### సమాధానం చెప్పలేక గ్రామ సభ నుంచి వెళ్లిపోయిన అధికారులు





**బద్వేల్ మేజర్ న్యూస్.** పంచాయతీ నిధుల దుర్వినియోగం పై గ్రామసభలోనిలదీసినప్రజలు.సమాధానం చెప్పలేక గ్రామ సభ నుంచి వెళ్లిపోయిన అధికారులు.కాశీనాయన మండలం కత్తెర గండ్ల గ్రామపంచాయతీలో వైసీపీ ప్రభుత్వంలో నాయకులకు అధికారులు అడుగులకు మడుగు లెత్తుతూ నాలుగు సంవత్సరాల నుంచి తక్కువ డబ్బులు వేచించి పనులు చేపట్టి లక్షలాది రూపాయలు వారి సొంత జోబులో వేసుకున్నారనిపంచాయతీ సంబంధించిన నిధులు దుర్వినియోగం అయ్యాయి అంటూ గ్రామసభలో గ్రామ ప్రజలు పంచాయితీ అధికారులను నిలదీసిన సంఘటన జరిగింది. కత్తెరగండ్ల. పంచాయతీ పరిధిలో నాలుగు సంవత్సరాల కాలంలో పంచాయతీకి లక్షలాది నిధులు మంజూరయ్యాయి దేనికి ఎంత ఖర్చు పెట్టింది వివరాలు వెల్లడించమంటే అధికారులు దొంగ బిల్లులు జత చేసుకొని ప్రజలకు వివరించారు అంటూ ప్రజలు అధికారులను నిల దీశారు. కాలువకు పైపులు వేసినందుకు 60000 ఎలా ఖర్చు అయిం దని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి ముళ్ళ కంచ వేసినం దుకు కనీసం 50,000 కూడా ఖర్చు కాదు అలాంటి దానికి లక్ష యాభై వేల రూపాయలు ఖర్చు అయ్యిందని అధికారులు తెలపడం, పాత గ్రావెల్ రోడ్డుకు మూడు లక్షల 80 వేల రూపాయలు నిధులు ఎలా డ్రా చేశారని మరొకటి గ్రావెల్ రోడ్డుకు రెండు లక్షల రూపా యలు డ్రా చేశారని గ్రీన్ అంబాసిడర్ల ఒకరోజు కూడా చెత్త బండి వాహనాన్ని నడపని వారి పేరు పైన లక్షలు ఎలా డ్రా చేశారని ముఖ్యంగా గ్రామ పంచాయతీలో వీధిలైట్లు లేవు ఎక్కడపడితే అక్కడ మురికి సిసి రోడ్లు లేవు ఎక్కడపడితే అక్కడ పైపు లైన్ వాటర్ లీకేజీ ప్రజలు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పంచాయతీ నిధులను గ్రావెల్ రోడ్ల వేశామని ఆ రూపంలో వారి జోబి నింపుకోవడం న్యాయమా అని ప్రజలు ప్రశ్నించారు దీనికి సమాధానం చెప్పలేక గ్రామసభలో అధికారులు వెళ్లిపోయారు. నిధు లు స్వాహాపై జిల్లా అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారిపై చర్యలు తీసుకోకపోతే సమగ్ర నివేదికతో కలెక్టర్‌ను కలుస్తాంఅని వారి సందర్భంగా తెలిపారు.

**ఈ విషయంపై వివరణ కోరగా..**

డిప్యూటీ ఎంపీడీవో రహీంను వివరణ కోరగా గ్రావెల్ రోడ్డుకు మూడు లక్షల 80 వేలు రూపాయలు డ్రా చేసిన విషయం నాకు తెలియదని మిగిలిన విషయాలు అడిగితే సరైన సమాధానం చెప్పకుండా మా దగ్గర అన్ని రికార్డులు ఉన్నాయని సమాధానం దాట వేశారు. నిధుల స్వాహాపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేసి చూద్దాం..



# మహిళపై అత్యాచారం

### - ఇద్దరు నిందితుల అరెస్టు

### నిందితుల్లో ఒకరు మైనర్

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** పెళ్లి కాని మహిళను గత ఎనిమిది నెలలుగా అత్యాచారం చేసిన సంఘటన వైఎస్సార్ కడప జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన పెళ్లి కాని మహిళ వయసు 22 ఏళ్ళు మాయ మాటలతో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఖాజీపేట సీఐ మోహన్, దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ లు బుధవారం దువ్వూరు పోలీస్ స్టేషన్లో నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు 8నెలల కిందట కోలాటం నేర్చుకుంటూ మహిళ సెల్ నెంబర్లు తీసుకొని నిందితుల్లో ఒకరైన మైనర్, ఆమెను మాయమాటలతో నమ్మించి బలవంతంగా ఆమెపై ఆత్యాచారం చేశాడు. ఆమె న్యూడ్ ఫోటోలను వీడియోలను ఆ మైనార్టీ నిందితుడు అతని మొబైల్లో పెట్టుకొని, ఆమెను బ్లాక్ మెయిల్ చేసి ఇంకోసారి అత్యాచారం చేశారు. మహిళ ఫోటోలను వీడియోలను నిందితుడు అతని స్నేహితుడైన ఈ కేసులో మరొక ముద్దాయి అయినటువంటి కార్తీక్ రెడ్డి వయసు 22 ఏళ్ళు, రెండు నెలల కిందట అతనికి వాట్సఅప్ ద్వారా ఆ మహిళ ఫోటోలు, వీడియోలను అతనికి పంపించాడు. కార్తీక్ రెడ్డి వీడియోను అడ్డం పెట్టుకొని ఆ మహిళను బ్లాక్ మెయిల్ చేసి అత్యాచారం చేశారని తెలిపారు. బాధిత మహిళ తల్లిదండ్రులు ఏమంటారో అని భయపడి కుటుంబ పరువు పోతుందని నిందితుల నుండి ఒత్తిడి బ్లాక్ మెయిల్ కు భయపడి ఇన్నాళ్లు ఆ మహిళ ఎవరికీ చెప్పలేదన్నారు. చివరకు ఆమె తన కుటుంబ సభ్యులకు తెలియపరచగా దువ్వూరు పోలీసులకు జూన్ నెల 28వ తేదీన ఆ మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేసి నిందితులను బుధవారం గుడిపాడు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ మోహన్ , ఎస్ఐ వినోద్ కుమార్ లు తెలిపారు.

# కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలకు కంటి పరీక్షలు

**ఖాజీపేట మేజర్ న్యూస్** ఖాజీపేట మండల పరిధిలోని కె.సుంకేసుల గ్రామం వద్దకల కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థులకు కడప నగరానికి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కంటిపరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన మాత్రలు, కంటి చుక్కల మందును అందచేశారు. మరీ ముఖ్యంగా అవసరమైన విద్యార్థులను పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం నందు పాఠశాల ఏఎన్ఎం మలికిరెడ్డి కళావతి ఆధ్వర్యాన పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. దాదాపు 25 మంది విద్యార్థులకు పుష్పగిరి కంటి ఆసుపత్రి నందు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ఏఎన్ఎం మలికిరెడ్డి కళావతి తెలిపారు. పాఠశాల నందు కంటి పరీక్షలు నిర్వహించిన ప్రముఖ నేత్ర వైద్యులు అమర్ నాథ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# ట్రిపుల్ ఐటీల మెస్‌లను మంచి సంస్థకు అప్పగించాలి


### మంత్రి లోకేష్ బాబుకు, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి వినతి



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రం లోని నాలుగు ట్రిపుల్ ఐటీలకు సంబంధించి హాస్టల్ మెస్‌లను మంచి సంస్థకు అప్పగించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం ఉండవల్లిలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీల్లో వేల మంది విద్యార్థినిలు చదువుతున్నారని, వీరికున్న మెస్‌లలో భోజనానికి సంబంధించి అనేక సందర్భాల్లో సమస్యలు వస్తున్నాయన్నారు. నాణ్యమైన ఆహారం, సరిగా భోజనం పెట్టడం లేదని, నిర్వాహకులు విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నా యన్నారు. ఈ విషయంపై విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారన్నారు. వీటన్నింటినీ ముగింపు పలకాల్సిన అవసరం ఉందని, భోజన సరఫరాలో అంకితభావంతో పనిచేస్తున్న అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థకు లేదా ఇతర ఏదైనా మంచి సంస్థకు అప్పగించాలని మంత్రిని విన్నవించారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ఎలాంటి ఆందోళన ఉండవని, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. ఈ విషయంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు.

# బిజెపిని గ్రామ స్థాయిలో పటిష్టం చేయండి

### జిల్లా నేతలకు రాష్ట్ర అధ్యక్షుడు సూచనలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీని గ్రామ స్థాయిలో పటిష్టం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివీఎన్ మాధవ్ బిజెపి జిల్లా నేతలను సూచించారు. బుధవారం విజయ వాడలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జిల్లా నేతలు ఆయనను కలిశారు. జిల్లాప్రధాన కార్యదర్శి గాలిహరి ప్రసాద్ నైతృత్వంలో పివీఎన్ మాధవ్‌ని ఘనంగా సత్కరించారు. దేశ ప్రజల ప్రయోజనాలు, వికసిత్ భారత్‌లను దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు కృషి చేయాలని, అమరావతి అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూచించారు. కూటమి మిత్ర ధర్మాన్ని పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బిజెపి నాయకులు రామ చంద్రా రెడ్డి, రవియాదవ్, తులసినాయుడు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుల భూకబ్జాపై ఫిర్యాదు



**కలసపాడు మేజర్ న్యూస్** మండలం లోని రెడ్డిపల్లె గంగాయపల్లె గ్రామానికి చెందిన రెవెన్యూ పొలంలో దాదాపు 100 ఎకరాలుపైన రామాపురం వైసిపి నాయకులు భూ అక్రమనకు పాల్పడ్డారని తెలుగు దేశంపార్టీ నాయకులు వీరారెడ్డి రసూల్ మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అంద జేశారు తెదేపామండల నాయకుడు పట్టాభిరెడ్డి, యువ నాయకుడు బుసికే శ్రవణ్ కుమార్ రెడ్డి జయరాంరెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు

# పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావం ఏమిటి?

## నేడు నో ప్లాస్టిక్ బ్యాగ్ డే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు దైనందిన జీవితంలో అంతర్భాగం. ఆహార ప్యాకేజింగ్ నుండి తేలికైన గృహోపకరణాల వరకు, ప్లాస్టిక్ దాని దృఢత్వం, స్థోమత మరియు బహుముఖ ప్రజ్ఞతో వివిధ పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ప్లాస్టిక్ వాడకం ఇళ్ళు, వైద్య పరికరాలు, ఆటోమొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకే పరిమితం కాలేదు. అవి లేకుండా మనుగడ సాగించడం ఊహించడం దాదాపు అసాధ్యం. ప్లాస్టిక్ సామర్థ్యం మరియు సౌలభ్యం కోసం తిరస్కరించలేని విధంగా దోహదపడిందని స్పష్టంగా తెలుస్తుంది, దాని ద్వారా వినియోగించబడే భారీ పరిమాణం పర్యావరణ ముప్పుగా మారింది, పర్యావరణంపై ప్లాస్టిక్ యొక్క కనిపించే మరియు హానికరమైన ప్రభావాలు ఉన్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు పల్లపు ప్రదేశాలు మరియు మహాసముద్రాలలో పేరుకుపోయాయి, ప్లాస్టిక్ యొక్క జీవఅధోకరణం చెందని స్వభావం కారణంగా శతాబ్దాలుగా కొనసాగే నెమ్మదిగా కానీ నిర్దిష్ట పర్యావరణ విపత్తును సృష్టిస్తున్నాయి. పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావాలను అరికట్టే ప్రయత్నాలకు మెరుగైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు, బయోడిగ్రేడబుల్ ప్రత్యామ్నాయాలు మరియు రీసైక్లింగ్ ద్వారా అనుబంధంగా ఉండాలి. పరిశుభ్రమైన, పచ్చని సమాజాన్ని సృష్టించే లక్ష్యంతో, వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వ సంస్థలు పర్యావరణంపై ప్లాస్టిక్ హానికరమైన ప్రభావాలను గణనీయంగా తగ్గించగలవు.

**ప్లాస్టిక్ కాలుష్యం అంటే ఏమిటి?**

'ప్లాస్టిక్ కాలుష్యం' అంటే పర్యావరణ వ్యవస్థలు, వన్యప్రాణులు మరియు మానవ ఆరోగ్యాన్ని నిరోధించే పర్యావరణంలో ప్లాస్టిక్ వ్యర్థాల అవశేష సేకరణ. ప్లాస్టిక్ కాలుష్యంలో సరిగ్గా విస్మరించబడిన ప్లాస్టిక్ ఉత్పత్తులు ఉన్నాయి, ఇవి డ్రైనేజీ వ్యవస్థలు, సముద్రాలను మూసుకుపోతాయి మరియు పర్యావరణానికి విషపూరిత రసాయనాలను విడుదల చేస్తాయి. రసాయనాల విడుదల దీర్ఘకాలిక పర్యావరణ మరియు పర్యావరణంపై ప్లాస్టిక్ యొక్క హానికరమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది, ఎందుకంటే దాని జీవఅధోకరణం చెందని స్వభావం అనేక సంవత్సరాలు నేల, ప్లాట్లు మరియు గాలిలో ఉండటానికి కారణమవుతుంది.

**వివిధ రకాల ప్లాస్టిక్‌లు**

వివిధ రకాల ప్లాస్టిక్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**పాలిథిలిన్ టెరెఫ్తలేట్:**

పానీయాల సీసాలు మరియు ఆహార నిల్వ కంటైనర్లలో విస్తృతంగా ఉపయోగించే పిఈటి, సులభంగా పునర్వినియోగపరచదగినది.

**అధిక సాంద్రత కలిగిన పాలిథిలిన్:**

ఈ ప్లాస్టిక్ మన్నికైనది మరియు పునర్వినియోగించదగినది, మరియు దీనిని డిటర్జెంట్ సీసాలు, పాల జగ్గులు మరియు పైపులలో ఉపయోగిస్తారు.

**పాలీ వినైల్ క్లోరైడ్:**

ప్లంబింగ్ పైపులు మరియు మెడికల్ ట్యూబింగ్‌లలో ఉపయోగించే దృఢమైన ప్లాస్టిక్, పివిసిని రీసైకిల్ చేయడం కష్టం మరియు విచ్ఛిన్నమైనప్పుడు విషపూరిత రసాయనాలను విడుదల చేస్తుంది.

**తక్కువ సాంద్రత కలిగిన పాలిథిలిన్:**

తక్కువ సాంద్రత కలిగిన పాలిథిలిన్‌ను సాధారణంగా వివిధ రకాల ప్లాస్టిక్ సంచులు మరియు చుట్టలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు.

**పాలీప్రొఫైలిన్:**

బాటిల్ మూతలు, ఆహార పాత్రలు మరియు కారు భాగాలలో ఉపయోగించే పిపి పునర్వినియోగపరచదగినది కానీ పెద్ద ఎత్తున తిరిగి ఉపయోగించబడదు.

**పాలీస్టైరిన్:**

స్టైరోఫోమ్ అని పిలువబడే ఆహార ప్యాకేజింగ్‌లో తరచుగా ఉపయోగించే పిఎస్, అత్యంత కాలుష్యకారక ప్లాస్టిక్‌లలో ఒకటి, రీసైకిల్ చేయడం చాలా కష్టం.

**ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావాలు ఏమిటి?**

పర్యావరణంపై ప్లాస్టిక్ యొక్క హానికరమైన ప్రభావాలు అంతులేనివి. చెత్తకుప్పలలోని ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి మరియు నీటి వనరులను విషపూరిత రసాయనాలతో కలుషితం చేస్తాయి, చుట్టుపక్కల ప్రాంతాలలో నేల సంతానోత్పత్తి, నీటి నాణ్యతను తగ్గిస్తాయి. పర్యావరణంపై ప్లాస్టిక్ యొక్క హానికరమైన ప్రభావాలు వన్యప్రాణులలో కూడా కనిపిస్తాయి. జంతువులు బ్యాగులు మరియు బాటిల్



మూతలు వంటి ప్లాస్టిక్‌ను తింటాయి, దీని ఫలితంగా ఉక్కిరిబిక్కిరి కావడం లేదా తీవ్రమైన అంతర్గత అవరోధం కారణంగా మరణం సంభవించవచ్చు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఉష్ణమండల తీరప్రాంత జలాల్లోని పర్యావరణ వ్యవస్థలను బెదిరిస్తాయి, చేపలు, సముద్ర పక్షులు,తాబేళ్లను ప్రమాదంలో పడేస్తాయి, ఇవి సులభంగా దానికి బలైపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణంపై ప్రభావం చూపడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ మరియు డయాక్సిన్ల మిశ్రమాన్ని కలిగి ఉన్న విషపూరిత పొగలు గాలిలోకి విడుదలవుతాయి, తద్వారా శ్వాసకోశ వ్యాధులు ప్రభావితమవుతాయి. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణంపై ప్లాస్టిక్ హానికరమైన ప్రభావాలు ఏర్పడటానికి మరొక ఉదాహరణ ప్లాస్టిక్ మురుగునీటి పారుదల వ్యవస్థల కారణంగా వరదలు సంభవించడం. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణంపై కలిగే హానికరమైన ప్రభావం నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు కూడా దారితీస్తుంది.

**ప్లాస్టిక్ కాలుష్యం యొక్క దీర్ఘకాలిక ప్రభావాలు:**

1. వాతావరణ మార్పు: ప్లాస్టిక్‌ల ఉత్పత్తి మరియు పారవేయడం, దహనం చేయడంతో సహా, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు దోహదం చేస్తాయి.
2. మానవ ఆరోగ్యం క్షీణించడం: మానవ శరీరాలలో మైక్రోప్లాస్టిక్‌లు కనుగొనబడ్డాయి, ఇవి ఆరోగ్య ప్రభావాల గురించి ఆందోళనలను లేవనెత్తుతున్నాయి.
3. పర్యావరణ వ్యవస్థ అంతరాయం: ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల పర్యావరణ వ్యవస్థ సమతుల్యత దెబ్బతింటుంది, మొక్కలు మరియు జంతుజాలానికి హాని కలుగుతుంది.

**ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత**

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ముఖ్యమైనది ఎందుకంటే ఇది వ్యర్థాలను చెత్తకుప్పల్లోకి వెళ్లడాన్ని తగ్గిస్తుంది, వనరులను ఆదా చేస్తుంది మరియు పర్యావరణంలో కాలుష్యం మరియు ప్లాస్టిక్ పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. రీసైక్లింగ్ సహజ వనరుల డిమాండ్‌ను తగ్గించడం, శక్తిని ఆదా చేయడం మరియు ప్లాస్టిక్ చెత్తకుప్పలో లేదా సముద్రంలో పేరుకుపోకుండా చూసుకోవడం ద్వారా పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదనంగా, వనరుల బాధ్యతాయుతమైన వినియోగం, పారవేయడంపై రీసైక్లింగ్ ప్రచార అవగాహన స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావం మరింత ఆందోళనకరంగా మారుతున్నందున, వృత్తాకార ఆర్థిక వ్యవస్థలు ప్లాస్టిక్‌లను కొత్త ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రీసైక్లింగ్‌కు మరో సానుకూల జీవితాన్ని ఇస్తుందని నిర్ధారిస్తాయి. ప్రాథమిక ప్లాస్టిక్ తయారీ అవసరం తగ్గింది మరియు అందువల్ల స్థిరమైన భవిష్యత్తుకు ఇది శుభసూచకం.

**ముగింపు**

ప్లాస్టిక్ ప్రపంచాన్ని మార్చివేసింది, దాని భయంకరమైన పర్యావరణ పరిణామాలతో పాటు రోజువారీ జీవితంలో కార్యాచరణకు మార్గం సుగమం చేసింది. భూమి కాలుష్యం, వన్యప్రాణులకు ముప్పు నుండి సముద్ర కాలుష్యం మరియు మైక్రోప్లాస్టిక్‌ల వ్యాప్తి వరకు పర్యావరణంపై ప్లాస్టిక్ కాలుష్యం యొక్క ప్రభావాలు స్పష్టంగా ఉన్నాయి, ఇది ప్రపంచ స్థాయిలో కాలుష్యాన్ని తగ్గించడానికి మార్గాల యొక్క తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై కఠినమైన నిబంధనలతో పాటు ప్లాస్టిక్‌ను నివారించడం, పునర్వినియోగం చేయడం మరియు రీసైకిల్ చేయడం కోసం ఒక చేతన ప్రయత్నం సమాధానం. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలిబీ రాబోయే తరాల కోసం మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్థిరమైన ఎంపికలు మరియు బాధ్యతాయుతమైన ప్లాస్టిక్ వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా దీనిని చేయవచ్చు.

# ఎమ్మెల్సీ ని కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:**పోరుమామిళ్లలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బద్వేలు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు ముస్లిం మైనార్టీ నాయకులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంత సమస్యలను వివరించారు.ముస్లిం మైనార్టీ వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. ప్రజా అవసరాలపై ఎమ్మెల్సీ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో 13 వార్డ్ మాజీ వర్క్ బోర్డు డైరెక్టర్ ఉమర్, 13వ వార్డ్ కౌన్సిలర్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు ఫింషేర్ (తాజ్), నూరుల్లా, రెహమాన్, జమాల్ వలి, పటాన్ కరిముల్లా, పార్టీ సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములు, ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపైన వెళ్ళిన ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎ.మణిప్రకాష్, లింగాల సూర్యనారాయణ రెడ్డి,దివ్యమని, యం.విద్యావతి,వి.చంద్రావతి, వినోనియ రాణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ఎండి. ఇలియాస్ అహమ్మద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసులు, పద్మజ, తవ్వా ఓబులరెడ్డి, రాముడు, సురేంద్ర నాయక్, రామ్ నాయక్ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.


# ఏపీ నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన బొమ్మన

### పివిఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కడప జిల్లా బిజెపి పార్లమెంట్ కన్వీనర్ సుబ్బరాయుడు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్‌ను కడప జిల్లా బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు బిజెపి పార్టీ కార్యాలయము నందు బుధవారం మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పట్టుశాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని బిజెపి పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాను ప్రకారం జిల్లాలో బిజెపి పార్టీ ఉన్నత స్థానానికి చేరువయ్యేలా కష్టపడి పని చేస్తా మన్నారు. అదేవిధంగా రానున్న రోజులలో స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక స్థానాలు కైవసంచేసుకొని బిజెపిపార్టీ జెండాను ఎగరవేస్తామని ఆయనకు హామీ ఇచ్చినట్లు సమాచారం. నేను వంట జిల్లాలోని వివిధ కేడర్కు చెందిన బిజెపి నాయకులు పాల్గొని ఆయనను అభినందించారు.

# వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని భేటీ అయిన పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన తాడేపల్లి లో జరిగిన వైసీపీ యువజన విభాగం విస్తృత స్థాయి సమావేశంలో పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి పాల్గొని వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం జరిగింది .ఈరోజు పులివెందుల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువజన విభాగం నాయకులకు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్ద ఎలా ఎండగట్టాలని దిశానిర్దేశం చేసారు అని అన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రధానంగా యువతకు విద్యార్థులకు సంబంధించిన ముఖ్యంగా వసతి దీవెన, ఫీజు రీ ఎంబర్స్ మెంట్,నిరుద్యోగ భృతి వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కూటమి ప్రభుత్వ వైఫల్యాల మీద పోరాడుతామని అన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు



కడప - మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయన వెంట ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్ రెడ్డి ఉన్నారు. ఆర్టీసీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

## పోలీస్ చట్టాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన

### యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జి.ఈదురు బాషా



కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రొద్దుటూరులోని దీప్తి జూనియర్ కాలేజి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.హెచ్.టి.యు) సి.ఐ జి.ఈదురు బాషా విద్యార్థినులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 112, రహదారి భద్రత, సోషల్ మీడియా %ు% సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎ.హెచ్.టి.యు సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు 3 టౌన్ ఎస్.ఐ పి. హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

### డా.వినయ్ కుమార్ రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్: క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెన్నూరు పి హెచ్ సి వైద్యులు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. టీబీ ముక్తా భరత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పీహెచ్సి పరిధిలోని శివాలపల్లి ఆరోగ్య కేంద్రం సిబ్బందితో టీబి నిర్మూలనపై అవగాహనా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సరైన అవగాహనా వల్లే టీబీ ని నియంత్రించ వచ్చునన్నారు. 60 ఏళ్ళు పై బడిన వారు షుగర్ వ్యాధిగ్రస్తులు,రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం అధికంగా బరువు తగ్గడం లాంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితముగా చేస్తున్న టీబీ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెస్ సుబ్బారామయ్య, టీబీ ఎస్టిఎస్ సుధామాధురి, ల్యాబ్ సూపెర్వైసర్ ప్రసన్నకుమార్,స్థానిక సిహెచ్ఓ సిబ్బంది బాబులమ్మ,నాగమణి, లక్ష్మీదేవి, ప్రజలు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో జోరు వాన

### డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అంగళ్లలోకి వర్షపు నీరు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో బుధవారం సాయంత్రం దాదాపు రెండు గంటలపాటు ఎడతెరిపి లేకుండా జోరు వాన కురిసింది. ఒక ప్రక్క పట్టణంలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా సాయిబాబా గుడి వద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు సిసి రోడ్డు వేయడం జరుగుతుంది. పట్టణంలో గాంధీ బొమ్మ సర్కిల్లోని పలు షాపుల్లోకి భారీగా వర్షపు నీరు చేరింది. వర్షపు నీరు ఎటు పోవడానికి దారి లేకపోవడంతో వ్యాపారస్తులు లబోదిబో మని మొత్తుకుంటున్నారు. వర్షపు నీరు చేరడంతో ఒక్కొక్క వ్యాపారస్తునికి లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని వ్యాపారస్తులు విచారం వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్యలు ఎప్పుడు తొలగిపోతాయోనని పోరుమామిళ్ల పట్టణ ప్రజలు వేచి చూస్తున్నారు.

## పాతూరు ప్రధాన వీధిలో త్రాగునీటికి కటకట

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని"అన్నట్లు ఇంతలా తెలుగు గంగ ప్రాజెక్టు ఉండి,ఎక్కడపడితే అక్కడ నీళ్లు ప్రవహిస్తూ ఉంటే మండల కేంద్రంలోని పాతూరు ప్రధాన వీధిలో మాత్రం గ్రామస్తులు నీటి కోసం కటకట అంటున్నారు. పాతూరు వీదిలోని రచ్చబండ వద్ద గ్రామానికి చెందిన మోటారు ఉంది. ఈ మోటార్ నుంచి త్రాగునీటికి గ్రామం లోకి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. రచ్చబండ నుంచి ప్రధాన వీధిలో ఉన్న ఇటుకల ఓబులేసు ఇంటి వద్ద వరకు త్రాగునీరు సప్లై అవుతుంది. అక్కడ నుంచి క్రింది వైపు అనగా మఠం వైపు ఉన్న ఇళ్లకు నీళ్లు రాక అల్లాడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ విషయంపై స్థానిక నాయకులతో విచారించి తగు చర్య లు చేపట్టాలని పాతూరుకు చెందిన గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.

## లింగాల మండలం ప్రధానోపాధ్యాయులకు దిశా నిర్దేశం చేసిన ఎంఈఓలు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని బుధవారం ఎంఈఓ 1 శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ 2 రామకృష్ణయ్య, వారి ఆధ్వర్యంలో లింగాల మండలం ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులందరికీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంఈఓ 1 శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రధానోపాధ్యాయులు పిల్లల హాజరు, ఉపాధ్యాయుల హాజరు,మరియు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, ఎలా ఉపయోగిస్తున్నారు. సమయపాలన, పదవతరగతి విద్యా ర్థులకు స్టడీ అవర్స్, ఈనెల 10వ తేదీన జరగబోయే మెగా పిటీఎం, గురించి, అవగాహన నిర్వహణపై మరియు అనేక అంశాల మీద చర్చించడం జరిగిందన్నారు. ఎంఈఓ 2 రామకృష్ణయ్య,మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్లో గదులు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు వంటల విషయంలో మీరు కూడా వంట వారికి చెప్పి రుచి పరంగా వంటలు బాగా ఉండాలని విద్యార్థుల విషయంలో అన్ని విధాల రణ ప్రధానోపాధ్యాయులు గమనించారని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో,లింగాల మండలంలోని ప్రధాన ఉపాధ్యాయులు, మరియు టీచర్లు, ఎంఈఓ, ఆఫీస్ సిబ్బంది, పాల్గొనడం జరిగినది.

# సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు లక్ష్యం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - ఇంటింటి పర్యటనలో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

కమలాపురం మేజర్‌న్యూస్ : ప్రతి ఇంటికి సంక్షేమం రాష్ట్ర అభివృద్దే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మొదటగా నియోజకవర్గ పరిధిలోని కమలాపురం మండలం గంగవరం పంచాయతీలో కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి కూట మి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమాలు వివరించిన ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం అయినా కూటమి ప్రభుత్వంలో సంవత్సరంలోపే ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబు తిన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు, మూడు సిలిండర్ల పథకం, ఒక ఇంట్లో ఎంతమంది ఉన్న అందరికీ తల్లికి వందనం, పేదల ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు, డీఎస్సీ అందించిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు, మన నియోజకవర్గంలోనే కొప్పర్తి ఇండస్ట్రియల్ లో అభివృద్ధికి సహాయం, అలాగే తొందర్లోనే మహిళలకు ఉచిత బస్సు, రైతన్నలకు అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందన్నారు, ఎవ్వరే గాని దిగులు పడవలసిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే చంద్రబాబు యొక్క లక్ష్యం అన్నారు, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించింది కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని ఇంటింటి కార్యక్రమంలో తెలిపారు, ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వంలో సంవత్సరంలోనే రాష్ట్రానికి తెచ్చిన ఎన్నో కంపెనీలు చంద్రబాబు నాయుడు అనుభవం అన్నారు, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ఎంత కష్టమైనా ముందుకు వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే మా లక్ష్యం అని మీ ముందుకు నేను వస్తున్నాను అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి రాఘవరెడ్డి, కంకర సుబ్బారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా,, తెలుగు యువత అధ్యక్షులు పుత్త ఎల్లారెడ్డి, తెలుగు యువత ఎర్రబెల్లి సుబ్బారెడ్డి,మర్రి వెంకటరమణ, గొర్ల గోపాల్ యాదవ్, రైతు సంఘం నాయకుడు ప్రభాకర్ రెడ్డి, రెడ్డి కరీం, నబి రసూల్, కార్యకర్తలు పాల్గొన్నారు,

